ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 01-11-2025 సంపుటి : 1 సంచిక :135 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## భారత్‌లో మాకు ఆల్ టైమ్ రికార్డ్ రెవెన్యూ

భారత్‌లో ఆల్‌టైమ్ రికార్డు ఆదాయం నమోదు చేసిన యాపిల్

సెప్టెంబర్ త్రైమాసికంలో 102.5 బిలియన్ డాలర్ల రికార్డు రెవెన్యూ



టెక్ దిగ్గజం యాపిల్, సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో అద్భుతమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. మిగతా 2లో

## టాంజానియాలో వివాదాస్పదంగా ఎన్నికలు

టాంజానియాలోని అరుషాలో విధ్వంసం దృశ్యం

జనం నిరసనలు.. వీధుల్లోకి మిలటరీ



నైరోబి(కెన్యా): టాంజానియాలో ఎన్నికలు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీశాయి. గురువారం రెండో రోజు కూడా నిరసనలు కొనసాగాయి. వివిధ ఘటనల్లో ఇద్దరు చనిపోయినట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 1961 నుంచి అధికారంలో మిగతా 2లో

## చైనాపై 10 శాతం టారిఫ్ తగ్గింపు : ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు.

దక్షిణ కొరియాలోని బూసాన్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం, చైనాపై సుంకాలను 10 శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించారు.



బుసాన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు.దక్షిణ కొరియాలోని బూసాన్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం, మిగతా 2లో

## క్యాన్సర్‌పై వారికి అవగాహన ఉండాల్సిందే




- ఇన్నర్ వీల్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర్ రావు పాల్గొన్నారు.
- ప్రపంచం మొత్తం క్యాన్సర్‌ని జయించటం కోసం పోరాడుతోందన్నారు. క్యాన్సర్‌ని జయించాలంటే, మొట్టమొదటి పరిస్థితుల్లోనే దాన్ని దయాగ్నైస్ చేస్తే చాలా వరకు క్యూరైపోయే పరిస్థితి ఉంటుందని చెప్పారు.
- లేటెస్ట్ టెక్నాలజీ, లేటెస్ట్ ట్రీట్‌మెంట్‌తో అనేక క్యాన్సర్లకి మందులు, వ్యాక్సిన్ కూడా వచ్చాయని.. దీన్ని సామాన్య ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

## ట్రోల్ చేసేవారిని పట్టించుకోను.. ప్రజల

# ప్రాణాలే నాకు ముఖ్యం

- ఆలయ శంకుస్థాపనకు హాజరైన మంత్రి నారా లోకేష్
- ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్
- వేదమంత్రాల నడుమ భూమిపూజ చేసి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి
- ఆలయ పునఃనిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నారా లోకేశ్
- మంత్రికి బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కూటమి నాయకులు, అధికారులు

సోషల్ మీడియాలో తమ పార్టీని ఎంత ట్రోల్ చేసినా పట్టించుకోబోమని ఏపీ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.

మొంథా తుఫాను అలెర్ట్ వచ్చిన వెంటనే మా ప్రభుత్వం చేపట్టిన సహాయకచర్యలను హేళన చేస్తున్నారని..ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో ఉంటూ ప్రతీ అంశాన్నీ ట్రోల్ చేసిన వారూ ఉన్నారని కాని వాటిని మేము పట్టించుకోమని అన్నారు.

ప్రజల ప్రాణాల రక్షణ మాకు ముఖ్యమని, ప్రతీ మూగజీవినీ కాపాడటమే తమ లక్ష్యం అని తెలిపారు.

అంతా కలిసి అవిశ్రాంతంగా పనిచేశామని.. ధన, జన నష్టం లేకుండా చూడగలిగాం అన్నారు.

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం ఎలచెట్లదిబ్బలో చిక్కుకుపోయిన గొర్రెల కాపరులను అధికార యంత్రాంగం సురక్షితంగా ఒడ్డుకు చేర్చిందని పేర్కొన్న నారా లోకేష్.

నలుగురి ప్రాణాలు కాపాడిన బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లి మండలం కుంచనపల్లిలో శ్రీ గంగా, శ్రీ అన్నపూర్ణా దేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయ పున: నిర్మాణ పనులు భక్తి శ్రద్ధల నడుమ ప్రారంభమయ్యాయి.



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ ఆలయ పున: నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేవతామూర్తులను దర్శించుకొని కానుకలను సమర్పించారు. వేద పండితుల ఆశీర్వచనాలను పొందారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.దేవాలయాల జీర్ణోద్ధరణ, పునర్నిర్మాణం వల్ల పుణ్యం లభిస్తుందని. ప్రజల్లో భక్తి భావం, ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని పండితులు చెబుతున్నారు.

సోషల్ మీడియాలో తమ పార్టీని ఎంత ట్రోల్ చేసినా పట్టించుకోబోమని ఏపీ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. మొంథా తుఫాను అలెర్ట్ వచ్చిన వెంటనే మా ప్రభుత్వం చేపట్టిన సహాయకచర్యలను హేళన చేస్తున్నారని..ఇతర రాష్ట్రాల్లో, మిగతా 2లో

## సీబీఐని పావుగా వాడుకోవాలని చూస్తున్నారు



- మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత లోతైన దర్యాప్తు చేయాలంటూ సునీతారెడ్డి వేసిన పిటిషన్‌పై శుక్రవారం సీబీఐ కోర్టులో విచారణ జరిగింది.
- కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో నిందితులు కౌంటర్లు దాఖలు చేశారు.
- వివేకా కుమార్తె సునీతారెడ్డి చేసిన వినతిని తిరస్కరించాలని కోరుతూ కోర్టులో నిందితులు కౌంటర్ వేశారు.

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత లోతైన దర్యాప్తు చేయాలంటూ సునీతారెడ్డి వేసిన పిటిషన్‌పై శుక్రవారం సీబీఐ కోర్టులో విచారణ జరిగింది. కోర్టు ఆదేశాల మేరకు మిగతా 2లో

## 'నారా వారి సారా' బయటపెట్టినందుకే కక్ష..

# ఏ టెస్టుకైనా సిద్ధం

**ఏం చేసినా ఇలానే ఉంటా: జోగి రమేశ్ సంచలన వ్యాఖ్యలు**

సీఎం చంద్రబాబు, లోకేశ్ పై జోగి రమేశ్ ఫైర్

నారా వారి సారా వ్యవహారం బయటపెట్టినందుకే కక్ష సాధింపు అని మండిపాటు

తనను బద్నాం చేసి వైసీపీని దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపణ



కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా తాను మాత్రం ప్రశ్నిస్తూనే ఉంటానని మాజీ మంత్రి జోగి రమేశ్ అన్నారు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువు మిగతా 2లో

## ఏ శాఖ ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తా...



మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణం.. శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, సీఎం

కిషన్ రెడ్డి తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్న అజారుద్దీన్

తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదని వ్యాఖ్య

కిషన్ రెడ్డికి అవగాహన లేకుండా తనపై విమర్శలు చేస్తున్నారన్న అజారుద్దీన్

కాంగ్రెస్ సీనియర్ నేత, భారత జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ మిగతా 2లో

## బాధితులు ఇళ్లకు వెళ్లడానికి

# ముందే సాయం చేస్తాం

**తుపాను వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం**

యుద్ధ ప్రాతిపదికన పంటనష్టం అంచనా, పరిహారం చెల్లింపులు చేస్తామని చెప్పారు

సీఎం చంద్రబాబు నేతృత్వంలో, ప్రభుత్వ ముందస్తు సన్నద్ధత మూలంగా నష్టం తీవ్రత తగ్గిందని అన్నారు.

లక్ష 16 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు.



మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. అవనిగడ్డ నియోజకవర్గం, కోడూరు మండలంలో క్షేత్రస్థాయిలో మిగతా 2లో

## సర్దార్ స్ఫూర్తితోనే మోడీ ముందడుగు



- ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
- పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు.
- సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టీకి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసమే

# మంత్రివర్గంలోకి అజారుద్దీన

- జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి
- దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారు: కేటీఆర్
- మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ట్విట్టర్ దాడి

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు

ఉపఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆపదమొక్కులు మొక్కుతోందని విమర్శ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని చెప్పారు.

అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపద మొక్కులు మొక్కుతున్నదని ధ్వజమెత్తారు.

జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు.

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీఎట్టకేలకు మిగతా 2లో



జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు. ఈమేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం



- బ్లీహిల్స్‌లో వెనుకపడిపోయిన కాంగ్రెస్.. బీఆర్ఎస్‌ను ఎలాగైనా నిలువరించడానికి ఆపసోపాలు పడుతున్నది.
- ఖబరస్తాన్‌కు భూకేటాయింపు బెడిసి కొట్టడంతో.. ముస్లిం మైనార్టీలను తమ వైపు తిప్పుకునేందుకు మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెడుతున్నది.

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో వెనుకపడిపోయిన కాంగ్రెస్.. బీఆర్ఎస్‌ను ఎలాగైనా నిలువరించడానికి ఆపసోపాలు పడుతున్నది. ఖబరస్తాన్‌కు భూకేటాయింపు బెడిసి కొట్టడంతో.. మిగతా 2లో

## భారత్‌లో మాకు ఆల్ టైమ్ రికార్డ్ రెవెన్యూ

ముఖ్యంగా భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో రికార్డు స్థాయిలో ఆదాయం సాధించినట్లు కంపెనీ సీఈఓ టిమ్ కుక్ వెల్లడించారు. ఐఫోన్ల అమ్మకాలు భారీగా పెరగడంతో ఇండియాలో తమకు ఆల్ టైమ్ రెవెన్యూ రికార్డ్ నమోదైందని ఆయన స్పష్టం చేశారు.కంపెనీ ఆర్థిక ఫలితాలను విడుదల చేసిన అనంతరం టిమ్ కుక్ విశ్లేషకులతో మాట్లాడారు. "భారత్, యూఏఈ వంటి వర్ధమాన మార్కెట్లలో కొత్త స్టోర్లను ప్రారంభించాం. మా అత్యుత్తమ ఉత్పత్తులతో ఈ ఏడాది అత్యంత రద్దీ సీజన్‌కు సిద్ధమవుతున్నాం" అని ఆయన తెలిపారు. అమెరికా, కెనడా, పశ్చిమ యూరప్, జపాన్, కొరియా వంటి డజన్ల కొద్దీ దేశాల్లో కూడా రికార్డు స్థాయి అమ్మకాలు నమోదైనట్లు టిమ్ కుక్ వెల్లడించారు. ఈ త్రైమాసికంలో ఐఫోన్ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా 49 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చిందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 6 శాతం అధికమని కంపెనీ పేర్కొంది. యాపిల్ సీఎఫ్ఓ కెవాన్ పరేఖ్ మాట్లాడుతూ... "భారత్‌లో ఆల్ టైమ్ రికార్డ్ నమోదు చేశాం. లాటిన్ అమెరికా, మధ్యప్రాచ్యం, దక్షిణాసియా వంటి అనేక అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో సెప్టెంబర్ త్రైమాసికంలో రికార్డులు సృష్టించాం" అని వివరించారు. 2025 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో (సెప్టెంబర్ 27తో ముగిసిన) యాపిల్ మొత్తం 102.5 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 8 శాతం ఎక్కువ. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆదాయం 416 బిలియన్ డాలర్లకు చేరుకుందని పరేఖ్ తెలిపారు.కొత్తగా విడుదలైన ఐఫోన్ 17, ఐఫోన్ 17 ప్రో, ప్రో మాక్స్, ఐఫోన్ ఎయిర్ లైనప్‌తో పాటు ఎయిర్‌పాడ్స్ ప్రో 3, యాపిల్ వాచ్ సిరీస్ అమ్మకాల వల్లే ఈ వృద్ధి సాధ్యమైందని కంపెనీ తెలిపింది. ఈ నేపథ్యంలో తమ వాటాదారులకు ప్రతి షేరుకు 0.26 డాలర్ల చొప్పున డివిడెండ్ చెల్లించనున్నట్లు యాపిల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రకటించింది. ఈ డివిడెండ్ నవంబర్ 13న వాటాదారులకు అందనుంది.

## టాంజానియాలో వివాదాస్పదంగా ఎన్నికలు

ఉన్న చమా చా మపిందుజి(సీసీఎం) మరోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటోంది. ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇద్దరు నేతల్ని ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించింది. ఎన్నికల సంస్కరణలకు పిలుపునిచ్చిన ప్రధాన ప్రతిపక్ష నేత టుండు లిస్సును దేశద్రోహం నేరం కింద జైలులో పెట్టారు. రెండో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి లుహా ఎంపినాను సైతం అనర్హుడిగా ప్రకటించారు. దీంతో, ప్రస్తుత అధ్యక్షురాలు సమియా సులుహు హసన్‌తో ఎన్నికల బరిలో చిన్నాచితకా పార్టీలకు చెందిన 16 మంది పోటీ పడ్డారు. వీరెవరూ ప్రచారం కూడా చేయలేదు. బుధవారం పోలింగ్ జరిగింది. జనం స్పందన అంతంతమాత్రంగానే ఉంది. నిరసన కారులు ఒక బస్సుకు, గ్యాస్ స్టేషన్‌కు నిప్పంటించారు. పలు చోట్ల పోలీస్‌స్టేషన్లపై దాడులకు దిగారు. పోలింగ్ స్టేషన్లను ధ్వంసం చేశారు. ఘర్షణల్లో ఒక పౌరుడు, ఒక పోలీసు అధికారి చనిపోయారు. దీంతో, ప్రభుత్వం బుధవారం సాయంత్రం వాణిజ్య రాజధాని దారెస్సలామ్‌లో కర్ఫ్యూ విధించింది. అయినప్పటికీ రాత్రి నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. ఉద్యోగులను ఇళ్ల నుంచే విధులు నిర్వహించాలని ప్రభుత్వం కోరింది. అత్యవసరం కాని సిబ్బంది బయటకు రావద్దని సూచించింది. రహదారులపై ఆర్మీ అడ్డంకులను ఏర్పాటు చేసింది. సరైన పర్మిషన్లు లేని వారిని ఇళ్లకు పంపించి వేసింది. ప్రధాన ఎయిర్‌పోర్టుకు చేరుకునేందుకు నిరసనకారులు చేసిన ప్రయత్నాలను సైన్యం నిలువరించింది. కెన్యా సరిహద్దులకు సమీపంలో ఉన్న మంగాంగా పట్టణంలో నిరసనలు పెద్ద ఎత్తున జరిగాయి. వీరిని చెదరగొట్టేందుకు పోలీసులు జరిపిన లాఠీచార్జిలో పలువురు గాయపడ్డారు. వ్యాపార సంస్థలు పనిచేయలేదు. గురువారం వెలువడిన మొట్టమొదటి ఫలితాల్లో 272 నియోజకవర్గాలకు గాను 8 చోట్ల 96.99 శాతం ఓట్లు అధ్యక్షుడు హసన్‌కే పడినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ ఫలితాలపై యూరోపియన్ పార్లమెంట్ తీవ్రంగా స్పందించింది. 'టాంజానియాలో ఎన్నికలు స్వేచ్ఛగా జరగలేదు. నిష్పాక్షికమూ కాదు'అంటూ వ్యాఖ్యానించింది. ప్రజాస్వామ్యం, పౌరుల హక్కుల కోసం గట్టిగా నిలిచి పోరాడాలని ప్రజాస్వామ్య శక్తులకు పిలుపునిచ్చింది.

## చైనాపై 10 శాతం టారిఫ్ తగ్గింపు : ట్రంప్

చైనాపై సుంకాలను 10 శాతం తగ్గిస్తున్నట్టు ప్రకటించారు.వాణిజ్యం, అరుదైన ఖనిజాల ఎగుమతి సహా ముఖ్యమైన అంశాలపై ఇరు దేశాల మధ్య ఒక అవగాహన కుదిరిందని, దీంతో చైనాపై టారిఫ్‌ను 57 శాతం నుంచి 47 శాతానికి తగ్గిస్తున్నట్టు ట్రంప్ చెప్పారు. అలాగే అరుదైన ఖనిజాల విషయంలో చైనాతో నెలకొన్న సమస్యను పరిష్కరించినట్టు ఆయన అన్నారు.

## క్యాన్సర్‌పై వారికి అవగాహన ఉండాల్సిందే

ఇన్నర్ వీల్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచం మొత్తం క్యాన్సర్‌ని జయించటం కోసం పోరాడుతోందన్నారు. క్యాన్సర్‌ని జయించాలంటే, మొట్టమొదటి పరిస్థితుల్లోనే దాన్ని దయాగ్నైస్ చేస్తే చాలా వరకు క్యూరైపోయే పరిస్థితి ఉంటుందని చెప్పారు. లేటెస్ట్ టెక్నాలజీ, లేటెస్ట్ ట్రీట్‌మెంట్‌తో అనేక క్యాన్సర్లకి మందులు, వ్యాక్సిన్ కూడా వచ్చాయని.. దీన్ని సామాన్య ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా బెస్ట్ క్యాన్సర్‌తో పాటు సర్వైవల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.క్యాన్సర్ రహిత ఆంధ్రప్రదేశ్‌ను చూడాలన్నదే సీఎం చంద్రబాబు కల అని స్పష్టం చేశారు. మహిళలు, విద్యార్థినిలకు క్యాన్సర్‌పై అవగాహన ఉండాలని సూచించారు. ఈ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు కేవలం సమాచారాన్ని అందించడమే కాకుండా ప్రజలలో భయాన్ని తొలగిస్తాయన్నారు.

## సీబీఐని పావుగా వాడుకోవాలని చూస్తున్నారు

ఈ కేసులో నిందితులు కౌంటర్లు దాఖలు చేశారు. వివేకా కుమార్తె సునీతారెడ్డి చేసిన వినతిని తిరస్కరించాలని కోరుతూ కోర్టులో నిందితులు కౌంటర్ వేశారు. సునీత దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారని, తదుపరి దర్యాప్తు కోరడం వెనుక వ్యక్తిగత, రాజకీయ ఎజెండా రెండూ ఉన్నాయని నిందితులు పేర్కొన్నారు. నిందితులుగా ఉన్న ఏ5 నిందితుడు దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఏ7 వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఏ8 కడప ఎంపీ అవినాష్ రెడ్డి ఈ మేరకు న్యాయస్థానంలో కౌంటర్ దాఖలు చేశారు.సునీతా రెడ్డి తనకు కావాల్సిన విధంగా దర్యాప్తు జరగాలని కోరుకుంటున్నారని.. ఇందుకు సీబీఐని పావుగా వాడుకోవాలని చూస్తున్నారని అవినాష్ అన్నారు. అలాగే సీబీఐ కూడా లొంగిపోయిందని కడప ఎంపీ.. కోర్టుకు తెలిపారు. పార్లమెంట్ సభ్యుడైన అవినాష్ రెడ్డిని నిందితుడిగా చేర్చడం ద్వారా సీబీఐ లొంగిపోయినట్లు స్పష్టంగా కనిపిస్తోందని నిందితులు కౌంటర్లో తెలిపారు. సునీతారెడ్డి నిర్దేశం మేరకు తదుపరి దర్యాప్తు చేపట్టి దస్తగిరి అప్రూవర్‌గా మారారని.. స్వేచ్ఛగా వదిలేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.తదుపరి దర్యాప్తు చేయడానికి కొత్త విషయాలు ఏవీలేవని కోర్టుకు తెలిపారు.

## సర్దార్ స్ఫూర్తితోనే మోడీ ముందడుగు

ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మీడియాతో మాట్లాడుతూ.. పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు. సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టీకి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు. కేవలం నెహ్రూ కుటుంబమే కాంగ్రెస్‌కు నచ్చుతుందన్నారు. కాంగ్రెస్‌కు దేశమంటే నెహ్రూ, నెహ్రూ అంటే దేశమని.. నెహ్రూ తప్ప కాంగ్రెస్‌కు ఎవ్వరూ అవసరం లేదని విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు. పటేల్‌ను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ ది అంటూ ఆరోపించారు. పటేల్‌ను తెలంగాణ బిడ్డలు ఎవరూ మర్చిపోరని.. సర్దార్ చేసిన త్యాగమే తెలంగాణ అని చెప్పుకొచ్చారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం

ముస్లిం మైనార్టీలను తమ వైపు తిప్పుకునేందుకు మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెడుతున్నది. నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు జూబ్లీహిల్స్ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సానుభూతితోపాటు, కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తుండటంతో ఉపఎన్నికలో సునీత గెలుపు ఖాయమనే వాదన వినిపిస్తున్నది.ఇక ప్రచారానికి వెళ్లిన కాంగ్రెస్ మంత్రులు, నాయకులను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. రెండేండ్లలో తమకు ఏమి చేశారంటూ ప్రశ్నిస్తున్నారు. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న అధికార పార్టీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కుటుంబ అరాచకాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతున్నది. గల్లీలు దాటనీయం, ఇండ్లలో ఉండనీయబోమంటూ నవీన్‌యాదవ్ హెచ్చరించిన కొద్ది గంటలకే ఆయన తమ్ముడు వెంకట్‌యాదవ్ కూడా బెదిరింపులకు దిగారు. వెంగళరావునగర్ పరిధిలోని వికాస్‌పూర్‌లో ప్రచారం చేస్తూ రోడ్డు పక్కన నిల్చున్న ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ తాతా మధు అనుచరులపై గూండాగిరీ చేశారు. 'ఎవర్రా మీరు ఇక్కడ నిలబడ్డరు? ఎక్కడి నుంచో వచ్చిన @#%కొడుకులు ఇక్కడ ప్రచారం చేస్తార్రా? రేపటి నుంచి ఒక్కడు కూడా ఇక్కడ కనపడొద్దు. కనిపిస్తే చంపేస్తాం కొడుకుల్లారా.

## గదిలో కూర్చోవడం కాదు.. చర్చకు రా..?

మొంథా తుపాను బీభత్సంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు.అయితే పంటల బీమాపై సోషల్ మీడియాలో కొందరు వైసీపీ నేతలు, కార్యకర్తలు అసత్య ప్రచారాలు చేస్తున్నారు. దీంతో మంత్రి అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా జిల్లా పెనమలూరులో పర్యటించిన ఆయన జగన్‌పై మండిపడ్డారు. ప్రజలు కష్టాల్లో ఉంటే వైఎస్ జగన్‌మాత్రం గదిలో కూర్చుని దుష్ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.కేవలం విమానం లేనందునే జగన్ బెంగళూరు నుంచి రాష్ట్రానికి రావడంలేదని విమర్శించారు. పంటల బీమాపై జగన్ అసత్యాలు మాట్లాడుతున్నారని తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో జగన్ చేసిన వ్యాఖ్యలకు చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. గత ప్రభుత్వం ఏం చేసింది.. కూటమి సర్కార్ ఏం చేసిందనేదానిపై వాస్తవ నివేదికలతో చర్చకు వస్తామని ఛాలెంజ్ చేశారు. మామిడి రైతులను ఆదుకుంటే దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు.

## ట్రోల్ చేసేవారిని పట్టించుకోను.. ప్రజల ప్రాణాలే నాకు ముఖ్యం

ఇతర దేశాల్లో ఉంటూ ప్రతీ అంశాన్నీ ట్రోల్ చేసిన వారూ ఉన్నారని కాని వాటిని మేము పట్టించుకోమని అన్నారు. ప్రజల ప్రాణాల రక్షణ మాకు ముఖ్యమని, ప్రతీ మూగజీవినీ కాపాడటమే తమ లక్ష్యం అని తెలిపారు. అంతా కలిసి అవిశ్రాంతంగా పనిచేశామని.. ధన, జన నష్టం లేకుండా చూడగలిగాం అన్నారు. కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం ఎలచెట్లదిబ్బలో చిక్కుకుపోయిన గొర్రెల కాపరులను అధికార యంత్రాంగం సురక్షితంగా ఒడ్డుకు చేర్చిందని పేర్కొన్న నారా లోకేష్.. నలుగురి ప్రాణాలు కాపాడిన బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు .మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లి మండలం కుంచనపల్లిలో శ్రీ గంగా, శ్రీ అన్నపూర్ణా దేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయ పున: నిర్మాణ పనులు భక్తి శ్రద్ధల నడుమ ప్రారంభమయ్యాయి.ఆలయ పున: నిర్మాణ శంకుస్థాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఉత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ ఆలయ పున: నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేవతామూర్తులను దర్శించుకొని కానుకలను సమర్పించారు. వేద పండితుల ఆశీర్వచనాలను పొందారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.దేవాలయాల జీర్ణోద్ధరణ, పునర్నిర్మాణం వల్ల పుణ్యం లభిస్తుందని. ప్రజల్లో భక్తి భావం, ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని పండితులు చెబుతున్నారు. అంతేకాకుండా మానసిక ప్రశాంతతకు, ధార్మిక చైతన్యానికి దేవాలయం వేదికగా నిలుస్తుందంటున్నారు. అందుకే ప్రతి గ్రామంలోనూ, వీధిలోనూ రామాలయం గానీ, శివాలయం గానీ, గ్రామ దేవతల ఆలయాలు గానీ ఉంటాయని చెబుతున్నారు. దేవాలయాలు కేవలం పూజాధికాలకే పరిమితం కాదని.. అవి శక్తి చైతన్య కేంద్రాలని చెబుతున్నారు. దేవాలయ పునర్నిర్మాణ పనులు జరగడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి మండలం కుంచనపల్లిలో శ్రీ గంగా, శ్రీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు గ్రామస్థులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బాణసంచా మోతలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మంత్రి లోకేశ్ ఆలయ పునఃనిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేసిన ఆయన, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత ధాన్యాదివాసంలో ఉన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులతో కలిసి ఫోటోలు దిగారు.అజారుద్దీన్ ఎన్నో విజయాలు అందించారని ఆయన కొనియాడారు.దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన క్రీడాకారుడిని మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖలు రాయడం దారుణమని భట్టివిక్రమార్క అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటే అందరూ స్వాగతించాలని, కానీ ఆయనను వద్దంటూ లేఖలు రాయడమేమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసమే బీజేపీ నేతలు ఈ లేఖ రాశారని ఆయన ఆరోపించారు. గత లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సహకరించిందని అన్నారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గెలవలేదని తెలిసే బలహీన వ్యక్తిని నిలబెట్టిం దని, అదే సమయంలో అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకో కుండా గవర్నర్‌పై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని ఆయన అన్నారు.ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేయడంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం స్పందించారు. మైనారిటీలకు మంత్రివర్గంలో అవకాశం ఇస్తే అడ్డుకునేలా బీజేపీ విషం చిమ్ముతోందని ఆయన మండిపడ్డారు. గొప్ప క్రీడాకారుడిని మంత్రివర్గంలోకి తీసుకుంటే అడ్డుకునే ప్రయత్నాలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉప ఎన్నికల వేళ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి ఎలా తీసుకుంటారని బీజేపీ ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.మొంథా తుపాను కారణంగా తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయి. దీంతో అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించడంతో జన జీవనం అస్తవ్యస్తం గా మారిపోయింది.తుఫాను నేపథ్యంలో సహాయ, పునరావాస చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్లు **SDRF, PR** 27 నిధులు వాడుకొని, తదుపరి 30 రోజుల్లో **RATIFY** చేసుకోవాలని, నిధులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. తుపాను నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ 48 గంటలు ముందుగా అందరినీ అలర్ట్ చేయడం, ప్రభుత్వ యంత్రాంగం అందుకు అనుగుణంగా స్పందించడంతో ప్రాణ నష్టాన్ని, భారీ ఆస్తి నష్టం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. అలాగే రాబోయే 24 గంటలు కలెక్టర్లు ఇతర అధికారులు సైక్లోన్, మాన్యువల్ దగ్గర పెట్టుకొని సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం వివరించారు.ఈ భీకర తుపాను కృష్ణా జిల్లా నుంచి నల్లగొండ, ఖమ్మం జిల్లా మీదుగా వెళ్లడంతో ఉత్తర తెలంగాణలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అధికారులు అప్రమత్తమై పత్తి తడవకుండా టార్పాలిన్లు కప్పడం, గోదాముల్లోకి పత్తి పంటను షిఫ్ట్ చేయడంతో పత్తి పంటను కాపాడుకోగలిగం అన్నారు. తుపాను నేపథ్యంలో ఉత్తర, దక్షిణ సీఎండీలు మొదలుకొని విద్యుత్ శాఖలు సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయని డిప్యూటీ సీఎం తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసమే మంత్రివర్గంలోకి అజారుద్దీన్

క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని చెప్పారు. అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపద మొక్కులు మొక్కుతున్నదని ధ్వజమెత్తారు.జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు. ఈమేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం ద్వారానే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన వరుస ట్వీట్లు చేశారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కకుండా చిత్తుగా ఓడించాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. అలాంటి ఓటమి రుచి చూస్తేనే అధికార పార్టీకి భయం పట్టుకుంటుందని, అప్పుడే పెండింగ్‌లో ఉన్న హామీల అమలుపై దృష్టి పెడుతుందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయి వాస్తవాలు అర్థమవుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు.ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 'ఆపదమొక్కులు' మొక్కుతోందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ పరువు కాపాడుకోవడం కోసమే రకరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే సినీ కార్మికులకు కొత్త వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోనుండడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేనంత హడావుడిగా హైదరాబాద్ వీధుల్లో తిరగడం వంటివి చేస్తున్నారని ఆరోపించారు. ఇవన్నీ కాంగ్రెస్ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని కేటీఆర్ తెలిపారు.ఈ ఉపఎన్నికలో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబితేనే, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయించినట్లు తెలిసిందని, ప్రజలు ఎలాగూ ఓటు వేయరని తెలిసి, దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. ఈ నియోజకవర్గంలో 13 వేల దొంగ ఓట్లు సృష్టించారని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్‌కు చెందిన వారు ఎవరో ఒకరు ఓటు వేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన 'మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం'లో కేటీఆర్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో మంత్రులు కొత్త వేషాలు వేసుకుని అభివృద్ధి చేస్తామని గల్లీ లీడర్లలా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను అంగట్లో సరుకులా కొని ఉప ఎన్నికలో గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి స్వయంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఆయన గెలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఓటర్లు ఆలోచించాలని అన్నారు.

## 'నారా వారి సారా' బయటపెట్టినందుకే కక్ష.. ఏ టెస్టుకైనా సిద్ధం

నకిలీ మద్యం వ్యవహారంలో ఆయన పేరు వినిపిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లి పార్టీ కార్యాలయంలో మీడియాతో జోగి రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందు వల్లే తనపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తనకు బాధ్యత ఉందని, అందువల్లే ప్రశ్నిస్తున్నానన్నారు. ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం తయారీని తానే బాహ్య ప్రపంచానికి చూపించానని తెలిపారు.అసలు ఈ కేసును సీబీఐతో విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నానని చెప్పారు. నకిలీ మద్యం వ్యవహారంలో తనకు ఎలాంటి సంబంధం లేదని దేవుడిపైనా ప్రమాణం చేశానని, ఇప్పటికిప్పుడు ఎలాంటి టెస్టులకైనా తాను సిద్ధమేనని సవాల్ విసిరారు. రిమాండ్‌లో ఉన్న జనార్ధన్ రావు ఆడియో ఎలా బయటకు వచ్చిందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి బాధ్యత ఉంటే చట్టాన్ని, వ్యవస్థలను తన చేతుల్లోకి తీసుకోకూడదని జోగి రమేశ్ వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పై వైసీపీ నేత జోగి రమేశ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను 'నారా వారి సారా' వ్యవహారాన్ని బయటపెట్టినందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, తనను ఓ కేసులో ఇరికించి పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు.జోగి రమేశ్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో నారా వారి సారా దందాను ఇబ్రహీంపట్నం కేంద్రానికి వెళ్లి మరీ ప్రజల ముందు ఉంచాను. అప్పటి నుంచే నాపై కుట్రలు మొదలుపెట్టారు. ఈ అంశాన్ని రాజకీయంగా పక్కదారి పట్టించేందుకే నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. చంద్రబాబు, లోకేశ్ నన్ను బద్నాం చేసి, వైసీపీని డ్యామేజ్ చేయాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు" అని విమర్శించారు.ఈ క్రమంలో తాను ఏ విచారణకైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. "లై డిటెక్టర్ టెస్టుకు, సీబీఐ విచారణకు, చివరికి నార్కో టెస్టుకైనా నేను సిద్ధం. తిరుమల వెంకన్న సన్నిధిలో ప్రమాణం చేస్తానని చెప్పాను. విజయవాడ దుర్గమ్మ వద్ద నా కుటుంబంతో సహా ప్రమాణం చేశాను. అయినా ఎవరూ స్పందించడం లేదు" అని జోగి రమేశ్ తెలిపారు. చంద్రబాబు తన హృదయాన్ని, వ్యక్తిత్వాన్ని గాయపరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేసు రిమాండ్ రిపోర్ట్‌లో తన పేరు లేనప్పటికీ, ఫేక్ వాట్సాప్ చాట్‌లు, వీడియోలను సృష్టించి తనపై బురద జల్లుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశానని తెలిపారు. తనకు జనార్ధన్ అనే వ్యక్తితో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. "ఏ తప్పు చేయని జోగి రమేశ్ మీకు దొరికాడా? చంద్రబాబు, లోకేశ్ ఎల్లకాలం అధికారంలో ఉండరు. ఏదో ఒకరోజు చట్టం ముందు సమాధానం చెప్పాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. ఈ కేసులో సిట్ అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిజాయతీగా విచారణ జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక్కో ఎకరానికి రూ.50వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.భారీ వర్షాలకు రైతన్నల ఆరుగాలం కష్టం నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. భారీ వర్షాలు రైతులకు ఎంతటి నష్టాన్ని మిగిల్చాయో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో తారవ్వ అనే మహిళా రైతు ఆవేదన చూస్తే అర్థమవుతున్నదని తెలిపారు.తారవ్వ అధికారుల కాళ్లు పట్టుకున్న వీడియోను కవిత సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఇలాంటి కష్టకాలంలో రైతులకు ప్రభుత్వం భరోసానివ్వాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు.

## బాధితులు ఇళ్లకు వెళ్లడానికి ముందే సాయం చేస్తాం

పర్యటించి మొంథా తుపాను కారణంగా జరిగిన పంటనష్టాన్ని స్వయంగా తెలుసుకున్నారు.తుపాను వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని హామీ ఇచ్చారు. యుద్ధ ప్రాతిపదికన పంటనష్టం అంచనా, పరిహారం చెల్లింపులు చేస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో, ప్రభుత్వ ముందస్తు సన్నద్ధత మూలంగా నష్టం తీవ్రత తగ్గిందని అన్నారు. లక్ష 16 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు.దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతు పనులు చేస్తామని అన్నారు. గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్ చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ప్రజలు పునరావాస కేంద్రాల నుండి ఇంటికి వెళ్లడానికి ముందే బాధితులకు వెయ్యి ఆర్థిక సాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కాగా, మొంథా తుపాను వల్ల రాష్ట్రానికి రూ.5,265 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే తెలిపారు.మొంథా తుపాను ప్రభావం పిఠాపురం నియోజకవర్గంపై తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, సర్వ సన్నద్ధతతో ఏర్పాట్లు చేశారు. పవన్ కళ్యాణ్ నిరంతరం నివేదికలు విశ్లేషించి అధికారులతో చర్చిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట తదితర తీర ప్రాంత గ్రామాల్లో సహాయక చర్యల పర్యవేక్షణకు గ్రామానికి ఒకరు చొప్పున ప్రత్యేక అధికారులను నియమించారు. 34మంది సభ్యులతో ఒక ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం పిఠాపురం నియోజకవర్గంలో అప్రమత్తంగా ఉంది. 34 బోట్లు సిద్ధం చేశారు. వీరికి తోడుగా 12 మంది సభ్యుల క్విక్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు, 12 మంది గజ ఈతగాళ్ళు ఉన్నారు. పిఠాపురం కేంద్రంగా ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం పని చేస్తోంది.కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో టెలీ కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తూ కాకినాడ జిల్లాలో ఉన్న తుపాను ప్రభావ పరిస్థితులను ఉప ముఖ్యమంత్రి సమీక్షిస్తూ ఉన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంట గంటకు నివేదికలు తీసుకుంటున్నారు. జిల్లాతోపాటు పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.పిఠాపురం నియోజకవర్గంలో 25 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశారు. ఇక్కడి ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్షిస్తుంది. ఆహారం, తాగునీరు, పాలు, అత్యవసర ఔషధాలను సమకూర్చి, వైద్య ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు నేల కూలితే తక్షణమే స్పందించేలా వ్యవస్థను సన్నద్ధం చేయడంతోపాటు 500 స్తంబాలను స్టాండ్ బైగా ఉంచారు. అలాగే పశువులకు ఇబ్బంది లేకుండా అవసరమైన పశు గ్రాశాన్ని కూడా గ్రామాల్లో ఉంచారు. వీటిపాటు ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాలను అనుసరించి- ఆకస్మిక వరదల హెచ్చరిక నేపథ్యంలో జల వనరుల శాఖ సిబ్బందిని సమాయత్తం చేశారు. పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయం చేసుకొంటున్నారు. పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ముఖ్యంగా తీర ప్రాంత గ్రామాల్లో పరిస్థితులను పర్యవేక్షించేందుకు గ్రామానికి ఒకరు చొప్పున ప్రత్యేక అధికారులను నియమించారు. ఉప్పాడలో బీసీ కార్పోరేషన్ ఈడీ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. మూలపేట, కోనపాపపేటల్లో డివిజన్ లెవల్ డెవలప్మెంట్ అధికారులను నియమించారు. అమీనాబాద్, అమరవిల్లిలలోనూ ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. పునరావాస శిబిరాల్లో ఉంటున్న ప్రజలకు ఆహారం ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు డి.డి.ఓ.ను, పెదపూడి తహసిల్దార్ లను నియమించారు. మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది మొత్తం సహాయక చర్యల్లో పాలు పంచుకుంటున్నారు. గ్రామీణ నీటి పారుదల శాఖ డి.ఇ. ఆధ్వర్యంలో రక్షిత తాగు నీరు ఏర్పాటు చేశారు. పునరావాస శిబిరాల్లో 12 వేల మందికి మధ్యాహ్న భోజనం, 15 వేల మందికి రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. 5 వేల పాల ప్యాకెట్లు, 1.50 లక్షల వాటర్ ప్యాకెట్లతోపాటు వాటర్ ట్యాంకర్లను కూడా సిద్ధం చేశారు. ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

## ఏ శాఖ ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తా...

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు, కుటుంబ సభ్యుల ఎదుట మంత్రిగా ప్రమాణం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హై కమాండ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రజలందరికీ తానేంటో తెలుసని..తనకు ఎవరి సర్టిఫికేట్ అవసరం లేదని కామెంట్ చేశారు. ఏ శాఖ ఇచ్చినా నిబద్ధతతో పని చేస్తానని.. తనకు ఏ శాఖ ఇవ్వాలో సీఎం నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఎవరో చేసిన కామెంట్స్‌కు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించేందుకు మంత్రి అజారుద్దీన్ నిరాకరించారు.తెలంగాణ రాష్ట్ర మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, భారత జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణం చేశారు.ఆయనతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణస్వీకారం చేయించారు. రాజ్‌భవన్ లోని దర్బార్ హాలులో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి , స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.అదేవిధంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ రామకృష్ణ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మహమ్మద్ అజారుద్దీన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సరిగ్గా మధ్యాహ్నం 12.25కు ప్రారంభమైన ప్రమాణ స్వీకార కార్యక్రమం కేవలం 9 నిమిషాల్లో ముగిసింది.తనకు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేత కిషన్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదని మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, తనపై వచ్చినవి ఆరోపణలు మాత్రమేనని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు సరికాదని ఆయన అన్నారు. తనపై ఒక్క కేసులో కూడా నేరం రుజువు కాలేదని ఆయన స్పష్టం చేశారు.తన గురించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదని వ్యాఖ్యానించారు. తన దేశభక్తి గురించి విమర్శలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనకు మంత్రి పదవి రావడానికి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మంత్రిగా అవకాశం కల్పించినందుకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు. మంత్రి పదవి దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశద్రోహులకు మంత్రి పదవి ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై అజారుద్దీన్ పై విధంగా స్పందించారు.

## నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** శ్రీకాళహస్తి నారాయణ పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులు తాము చదివిన పాఠ్యాంశాలు, ప్రాజెక్టులు, మరియు అకడమిక్ పురోగతిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా తమ నేర్చుకున్న విషయాలను వివరిస్తూ, ప్రదర్శనల ద్వారా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తమ ప్రతిభను చూపించారు. దీని ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరుగుతాయని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎ.జి.యం శ్రీనివాసులు మాట్లాడుతూ ు "స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులు తమ అభ్యాసంపై బాధ్యత తీసుకోవడం, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రగతిని ప్రత్యక్షంగా తెలుసుకోవడం జరుగుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య, ఆర్.ఓ నీలిమ, ఆర్.ఐ కిరణ్, ఆర్ డి గాయత్రి, వైస్ ప్రిన్సిపాల్ లత మరియు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కి బిజెపి నేత జి.వి. అమర్ నాథ్ అభినందనలు



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ కోట్టే సాయి గారిని, మాజీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి. అమర్ నాథ్ గారు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో జరిగిన సమావేశంలో జి.వి. అమర్ నాథ్ గారు చైర్మన్ సాయిని శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులకు సులభతర దర్శన సదుపాయాలు, సౌకర్యాల మెరుగుదల వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గరికపాటి చంద్రశేఖర్ బాబు, నవీన్ రాయల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పగడాల మురళి కి గౌరవ సత్కారం



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 31, గాయత్రి వార్తలు :**
**రిపోర్టర్ : రంజిత్**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు పగడాల మురళి ని అల్లు అర్జున్ అభిమానులు ఆప్యాయంగా కలుసుకుని ఘనంగా సన్మానించారు. అభిమానులు దుశాల్వా వేసి ఆయనకు గౌరవం తెలిపారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ ు "అల్లు అర్జున్ తెలుగునాట యువతకు ప్రేరణనిచ్చే నటుడు. ఆయన అభిమానిగా పగడాల మురళి కలవడం మా అదృష్టం" అని తెలిపారు.దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు పగడాల మురళి అభిమానుల సన్మానానికి ధన్యవాదాలు తెలుపుతూ, "సినీ అభిమానులు సమాజ సేవలోను ముందుండి మంచి మార్గంలో నడవాలి" అని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు అల్లు షఫీ, పవన్, మారి, ప్రవీణ్ కుమార్, తిరుమల గోవింద్, అశ్వదుల్లా తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా ఉక్కుమనిషి పటేల్ 150వ జయంతి.

**గాయత్రి వార్తలు:** స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) లో ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ్ పరిషత్ తెలంగాణ ప్రాంత శ్రద్ధా జాగరణ ప్రముఖ్ పరుశరామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ,సర్దార్ పటేల్ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలే మన దేశ ఐక్యతకు పునాది. ఆయన చేపట్టిన ఆపరేషన్ పోలో సెప్టెంబర్ 13న ప్రారంభమై 17న విజయవంతంగా ముగిసింది. దాంతోనే మన తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం లభించింది,అని పరుశరామ్ పేర్కొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో బోయిని పురుషోత్తం దీపప్రజ్వలన చేయగా, పాఠశాల ప్రధానాచార్య సముద్రాల రాజమౌళి పటేల్ జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ వేడుకలో పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. చక్రవర్తుల రమణాచారి, డా. నాళ్ల సత్య విద్యా సాగర్, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణచందర్, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్‌దయాల్, అప్పిడి వకుళాదేవి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రక్తదానం చేసిన 32 మంది శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులు

**కందుకూరు :గాయత్రి వార్తలు:** పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మొత్తం 127 మంది రక్తదానం చేయగా..అందులో బి.ఆర్.ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులు 32 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన యువత ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని అలవాటుగా చేసుకొని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు.అనంతరం కందుకూరు డీఎస్పీ సుబ్రహ్మణ్యం రక్త దానం చేసిన వారితో మాట్లాడుతూ.. అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈసందర్భంగా..బి.ఆర్.ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్రబాబు,ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, తదితర సిబ్బంది రక్తదానం చేసిన వివేక డిగ్రీ కళాశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల సిబ్బంది రాజారావు,



వాసు,కందుకూరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న కందుకూరు సీఐ , గుడ్లూరు సీఐ , కందుకూరు టౌన్, కందుకూరు రూరల్, ఉలవపాడు, గుడ్లూరు, లింగ సముద్రం, వి వి పాలెం పోలీస్ స్టేషన్ల ఎస్సై లు , పోలీస్ స్టేషన్ సిబ్బంది, కందుకూరు నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు,స్వర్ణ స్వయం కృషి మానసిక, దివ్యాంగుల పాఠశాల సిబ్బంది, కందుకూరు రెడ్ క్రాస్ రక్త దాతల వాట్సప్ సభ్యులు,కావలి రెడ్ క్రాస్ సంస్థ సిబ్బంది, కందుకూరు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారు,తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులను ఆదుకుంటాం మంత్రి డోల శ్రీ





**ప్రకాశం గాయత్రి వార్తలు:** మర్రిపూడి మండలంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి పర్యటించారు.మూడురోజుల క్రితం మొందా తుఫాన్ భారీ వర్షాల వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు మంత్రి డోల వీరాంజనేయ స్వామి భారీ వర్షాల వల్ల పంట నష్టం కలిగిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి డోలా వీరాంజనేయ స్వామి అన్నారు అనంతరం మీడియా సమావేశంలో మంత్రి డోల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ మొందా తుఫాన్ వల్ల రాష్ట్రం మొత్తం జలమయం అయిందని రవాణా వ్యవస్థ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితులు



ఏర్పడ్డాయని అన్నారు పంట నష్టాలు గురించి అడిగి తెలుసుకుని రైతులను పరామర్శించారు జిల్లాలో 23 వేల హెక్టార్లు పంట నష్టం జరిగిందని ఆయన అన్నారు ముఖ్యంగా వ్యవసాయ రంగంలో జొన్న,వరి, పత్తి, పెసర, ఆముదం, మొక్కజొన్న, పొగనారు, వరి నారు పూర్తిస్థాయిలో నష్టం జరిగిందని మంత్రి డోలా అన్నారు ఈ సందర్భంగా నష్టపోయిన ప్రతి రైతుని ప్రభుత్వం ఆదుకుంటుందని తుఫాన్ భారీ వర్షాలకు తెలుగుదేశం పార్టీ నిరంతరం శ్రమించిందని కార్యకర్తలు కూడా అంతే శ్రమించారని ఆయన అన్నారు త్వరలో రైతులకి నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని నిరంతరం ప్రజల కోసం శ్రమించే పార్టీ ఏదైతే ఉందో తెలుగుదేశం పార్టీ అని మీడియా సమావేశంలో మంత్రివర్యులు డోలా వీరాంజనేయ స్వామి అన్నారు

# ధర్మ కర్తవ్యం పూర్వజన్మ సుకృతమన్న కొట్టె సాయి ప్రసాద్

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

సహనం, నిజాయితీ మరియు ఇంద్రియ నిగ్రహం వంటి అత్యుత్తమ గుణాలను కలిగి ఉండి, మానవ సమాజాన్ని నైతికత మరియు ధర్మ మార్గంలో నడిపించడానికి నిర్వర్తించే ధర్మ కర్తవ్యం పూర్వజన్మ సుకృతం అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ శివాలయాలలో ఒకటిగా భక్తుల చేత పూజలు అందుకుంటూ, వాయులింగేశ్వరుడిగా పిలువబడే శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కొట్టే సాయి ప్రసాద్ ను శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు హస్త కళాకారులు ఘనంగా సత్కరించారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తుల సేవే మొదటి ప్రాధాన్యతగా పరిగణనలోకి తీసుకొని, ధర్మాన్ని అనుసరించి ఆలయ విశిష్టతను నలుదిశలా వ్యాప్తి చేయడానికి ధర్మకర్తల మండలి సమిష్టిగా ముందుకు వెళ్ళాలని, అందుకు వారందరికీ భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రార్థించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని తరతరాలుగా కొలుస్తూ, స్వామి వారి ధూపదీప నైవేద్యాలకు ఇతోధికంగా తోడ్పడి ఆలయ అభివృద్ధికి కృషి చేసిన వివిధ వర్గాలకు చెందిన వారిని గుర్తించి, వారికి ఆలయంలో నిర్వహించే పూజాది కార్యక్రమాలలో తగిన ప్రాధాన్యత కల్పించేలా ధర్మకర్తల మండలిలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ



రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్,గాండ్ల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు డైరెక్టర్ కొట్టే అనిల్, బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సంజాకుల మురళీకృష్ణ, రమేష్, హరి, కృష్ణమూర్తి, మురళీ నాయుడు, భాస్కర్, మణి, సుబ్బు, దుర్గ, సులేమాన్, కళాసృష్టి సంస్థ అధ్యక్షురాలు జి.మునిలక్ష్మి, చిన్ని, సుజాత, రవి, దొరస్వామి మరియు పలువురు హస్త కళాకారులు పాల్గొన్నారు.

## తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు : గాయత్రి వార్తలు:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందస్తు చర్యలతోనే మెంథా తుఫాను ప్రభావాన్ని తగ్గించగలిగామని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గుడ్లూరు మండలం రావూరు సచివాలయంలో (శుక్రవారం) తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే అధికారులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మెంథా తుఫాను సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు, కూటమి పార్టీ నాయకులు తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి మూడు పూటలా భోజనాన్ని, వైద్య సేవలను అందించారని తెలిపారు.రావూరు సచివాలయం పరిధిలోని పునరావాస కేంద్రాల్లో ఉన్న మత్స్యకారుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం తరపున 50 కేజీల బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ప్రజల భద్రత, సౌకర్యాల కోసం ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని, తుఫానుతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి తగిన సాయం అందించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు పోలుగంగు కృష్ణ, ఆవుల శీను, చేపల రమణయ్య, సుబ్రమణ్యం, అట్ల కోటయ్య పొట్టేల మురళి తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తిలో 'రన్ ఫర్ యూనిటీ'

**– యువతలో ఐక్యతా స్ఫూర్తి నింపిన డి.ఎస్.పి**

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 31, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ ఐక్యతా దినోత్సవం లో భాగంగా, శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్ ఆవరణలో శుక్రవారం 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డివిజనల్ పోలీస్ అధికారి నరసింహమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డి.ఎస్.పి నరసింహమూర్తి మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచారని, ఆయన చూపిన మార్గం దేశ యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ం డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకోకూడదని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాగే స్త్రీల పట్ల గౌరవభావంతో ప్రవర్తించాలి అని పిలుపునిచ్చారు. రన్ ఫర్ యూనిటీ ప్రస్థానం ది స్కూల్ ప్రాంగణం నుండి ప్రారంభమై, జయరామ్ రావు వీధి, నాలుగు మాడ వీధులు, వన్ టౌన్ సర్కిల్, మద్రాసు బస్టాండ్ మీదుగా సాగి ఆర్టీసీ కూడలి వద్ద



ముగిసింది. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మొదటి పట్టణ సి.ఐ. ప్రకాష్, రెండవ పట్టణ సి.ఐ. నాగార్జున రెడ్డి, తోట్టంబేడు సి.ఐ. తిమ్మయ్య, డివిజన్ పరిధిలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది, న్యాయవాదులు, కళాశాల బోధకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పట్టణ యువతలో దేశభక్తి, ఐక్యత, సామాజిక బాధ్యత పట్ల అవగాహన పెరిగిందని తెలిపారు

# తుఫాను బాధితులను ఆదుకుంటాం మంత్రి డోల శ్రీ





**ప్రకాశం గాయత్రి వార్తలు:**

మర్రిపూడి మండలంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి పర్యటించారు. మూడురోజుల క్రితం మొందా తుఫాన్ భారీ వర్షాల వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు మంత్రి డోల వీరాంజనేయ స్వామి భారీ వర్షాల వల్ల పంట నష్టం కలిగిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి డోలా వీరాంజనేయ స్వామి అన్నారు అనంతరం మీడియా సమావేశంలో మంత్రి డోల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ మొందా తుఫాన్ వల్ల రాష్ట్రం మొత్తం జలమయం అయిందని రవాణా వ్యవస్థ రోడ్లు పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితులు



ఏర్పడ్డాయని అన్నారు పంట నష్టాలు గురించి అడిగి తెలుసుకుని రైతులను పరామర్శించారు జిల్లాలో 23 వేల హెక్టార్లు పంట నష్టం జరిగిందని ఆయన అన్నారు ముఖ్యంగా వ్యవసాయ రంగంలో జొన్న,వరి, పత్తి, పెసర, ఆముదం, మొక్కజొన్న, పొగనారు, వరి నారు పూర్తిస్థాయిలో నష్టం జరిగిందని మంత్రి డోలా అన్నారు ఈ సందర్భంగా నష్టపోయిన ప్రతి రైతుని ప్రభుత్వం ఆదుకుంటుందని తుఫాన్ భారీ వర్షాలకు తెలుగుదేశం పార్టీ నిరంతరం శ్రమించిందని కార్యకర్తలు కూడా అంతే శ్రమించారని ఆయన అన్నారు త్వరలో రైతులకి నష్టపరిహారం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని నిరంతరం ప్రజల కోసం శ్రమించే పార్టీ ఏదైతే ఉందో తెలుగుదేశం పార్టీ అని మీడియా సమావేశంలో మంత్రివర్యులు డోలా వీరాంజనేయ స్వామి అన్నారు

# అమరవీరుల దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరం





**కందుకూరు గాయత్రి వార్తలు:**

పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఈ రోజు కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా కందుకూరు నియోజకవర్గ శాసన సభ్యులుఇంటూరి నాగేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్త దానం చేయడానికి వచ్చిన వారితో మాట్లాడుతూ 127 మంది రక్త దానం చేయడమైనది. ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కందుకూరు నియోజకవర్గ శాసనసభ సభ్యులు అయిన ఇంటూరి నాగేశ్వరావు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఆరోగ్యవంతమైన యువత ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని అలవాటుగా చేసుకొని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. అనంతరం కందుకూరు డీఎస్పీ సిహెచ్ విబి సుబ్రహ్మణ్యం రక్త దానం చేసిన వారితో మాట్లాడుతూ అందరికి కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న కందుకూరు సీఐ, గుడ్లూరు సీఐ కందుకూరు రూరల్, ఉలవపాడు, గుడ్లూరు, లింగ సముద్రం, వి వి పాలెం పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, అన్ని పోలీస్ స్టేషన్ సిబ్బంది, కందుకూరు నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, స్వర్ణ స్వయం కృషి మానసిక , దివ్యాంగుల పాఠశాల సిబ్బంది, కార్యకర్తలు, కందుకూరు రెడ్ క్రాస్, రక్త దాతల సభ్యులు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ సంస్థ వారు మరియు కందుకూరు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారు రక్త సేకరణ చేసినారు. 4

# తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

**కందుకూరు : గాయత్రి వార్తలు:**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందస్తు చర్యలతోనే మెంథా తుఫాను ప్రభావాన్ని తగ్గించగలిగామని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గుడ్లూరు మండలం రావూరు సచివాలయంలో (శుక్రవారం) తుఫాను బాధితులకు నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,మెంథా తుఫాను సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు, కూటమి పార్టీ నాయకులు తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించి, వారికి మూడు పూటలా భోజనాన్ని, వైద్య సేవలను అందించారని తెలిపారు. రావూరు సచివాలయం పరిధిలోని పునరావాస కేంద్రాల్లో ఉన్న మత్స్యకారుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం తరపున 50 కేజీల బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రజల భద్రత, సౌకర్యాల కోసం ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని, తుఫానుతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి తగిన సాయం అందించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు పోలుగంగు కృష్ణ, ఆవుల శీను, చేపల రమణయ్య, సుబ్రమణ్యం, అట్ల కోటయ్య పొట్టేల మురళి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి...

**– మెట్టు బాలకృష్ణ రెడ్డి**



**గాయత్రి వార్తలు:**

రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాల సద్వియోగం చేసుకోవాలి అని పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి తూప్రాన్ మనోహరబాద్ మండలాల్లో వెంకటాయపల్లి, బ్రాహ్మణపల్లి,రావెల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం నాడు స్థానిక నాయకులు మహిపాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి జావేద్ భాషా ధర్మేంద్ర తహసిల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.

# తల్లి తండ్రుల జ్ఞాపకార్థం ట్రస్టు ఏర్పాటు...

**– ప్రతి విద్యార్థికి తోడ్పాటు**
**– మాజీ సర్పంచి మైపాల్ రెడ్డి**
**– పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు..**

**గాయత్రి వార్తలు:**



తల్లి తండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా దుస్తుల పంపిణీ చేశారు. మనోహరబాద్ గ్రామ మాజీ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చిట్కుల మహిపాల్ రెడ్డి తల్లి ఇటీవలే మరణించింది. తల్లి తండ్రుల జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాల లో గల 150 మంది విద్యార్థులకు బుధవారం నాడు యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల పేరు మీద ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, పాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, వెంకట్ రెడ్డి,జావేద్ పాషా,మన్నే ధర్మేంద్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన యలమంచి ఉదయ్ కిరణ్ , కరివేద వెంకటేశ్వర రావు

**గాయత్రి వార్తలు:**



మియాపూర్ 108 డివిజన్ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , కరివేద వెంకటేశ్వర రావు తో కలిసి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ సమావేశం, ప్రజా సంక్షేమం పట్ల దృఢమైన కట్టుబాటుతో కూడిన నాయకత్వం, దృష్టి మరియు ప్రేరణాత్మక క్షణంగా నిలిచింది. సమావేశంలో, అమీర్‌పేట్ మైత్రి వనంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు విగ్రహ ప్రతిష్ట, నామినేటెడ్ పదవుల్లో తగిన గుర్తింపు మరియు ప్రాతినిధ్యం కల్పించాలన్న అంశాలపై చర్చ జరిగింది.

అదే సందర్భంలో, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటిస్తూ, పార్టీ నేతృత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు , పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ సలహాదారు వేం నరేంద్ర రెడ్డి , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ , కూకట్‌పల్లి ఇంచార్జ్ బండి రమేశ్ , చలసాని వెంకటేశ్వరావు,టీపీసీసీ జనరల్ సెక్రటరీ పృథ్వీ చౌదరి,మువ్వ సత్యనారాయణ,కమ్మ సంఘం ప్రతినిధులు బొడ్డు రవిశంకర్,ప్రసాద్,కలగరా శ్రీను,కండెపనేని రత్నాకర్ వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు మరియు ప్రముఖ సామాజిక నాయకులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో నియోజకవర్గంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే జారె

**గాయత్రి వార్తలు:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని ప్రజలు తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. నియోజకవర్గంలోని రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలని సూచించారు. పంట నిల్వ కేంద్రాల వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశించారు. అతి భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప బయటికి ఎవరు రావద్దని సూచించారు. నియోజకవర్గ అధికారులను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.